క్లుప్తంగా

చల్లగా చూడమ్మా.. గంగమ్మా..



రామ్‌ప్రసాద్‌రెడ్డిని సత్కరిస్తున్న గ్రామస్తులు

పుత్తూరు రూరల్: అందరినీ చల్లగా చూడాలని గంగమ్మ తల్లిని కోరినట్లు వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి తెలిపారు. బుధవారం పుత్తూరు హరిజనవాడలో జరిగిన గంగమ్మ జాతరలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఏ.హరి, తులసి, దిలీప్‌మొదలి, ప్రకాష్, అంకయ్య, రామయ్య, వెంకటముని, మునస్వామి, మురళి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆయన పుత్తూరు పట్టణానికి చెందిన సుబ్బన్న అనే వ్యక్తి మృతి చెందగా, వారికి ఇంటికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించారు.

నాడు-నేడు పనుల పరిశీలన



ప్రభుత్వ స్కూల్‌ను పరిశీలిస్తున్న డీఈఓ విజయేంద్రబాబు

నగరి : మండలంలో నాడు-నేడు పథకంలో చేపడుతున్న పనులను జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు, అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకటరమణారెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాడు-నేడులో భాగంగా పూర్తయిన 10 స్కూళ్లను, పెయింటింగ్ పనులు జరుగుతున్న కొన్ని స్కూళ్లను పరిశీలించిన వారు త్వరగా పాఠశాలలను విద్యార్థులకు అందుబాటులోకి తేవాలన్నారు. జరుగుతున్న పనుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ నమశ్శివాయం, హెచ్‌ఎం, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

ఉపాధిహామీ ఏపీఓగా మార్గరేట్



ఏపీఓ మార్గరేట్

పాలసముద్రం : మండల ఉపాధిహామీ పథకం ఏపీఓగా మార్గరేట్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె చిత్తూరు నుంచి పాలసముద్రం ఏపీఓగా బదిలీపై వచ్చారు. ఇక్కడ టెక్నికల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న భూపతి, వెదురుకుప్పం మండలానికి బదిలీ అయ్యారు. అనంతరం ఏపీఓ మార్గరేట్ మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిస్థితులు తమ పని బాధ్యత చేస్తామన్నారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా ధనుంజయులు



పాలసముద్రం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా ధనుంజయులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఎస్‌ఆర్‌పేట కళాశాల నుంచి బదిలీపై పాలసముద్రం జూనియర్ కళాశాలకు ప్రిన్సిపల్‌గా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

పట్టు సాగుతో లాభాలు



అవగాహన కల్పిస్తున్న పట్టుపరిశ్రమ సహాయ సంచాలకులు మోహన్‌బాబు

కార్వేటినగరం: పట్టు పంట సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చని పట్టు పరిశ్రమ జాయింట్ డైరెక్టర్ శోభారాణి అన్నారు. బుధవారం మండల పరిధిలోని, అన్నూరు, కేఎంపురం రైతు భరోసా కేంద్రాల్లో పట్టుసాగు, యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ పట్టుపురుగుల పెంపకానికి ప్రభుత్వపరంగా ప్రోత్సాహం ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం పట్టు పరిశ్రమశాఖ సహాయ సంచాలకులు మోహన్‌బాబు మాట్లాడుతూ పంట నాటడానికి ఎకరాకు రూ.18750, షెడ్డు నిర్మాణానికి రూ.2.25 లక్షలు మంజూరు చేస్తుందని సబ్సిడీ 50 శాతం ఉంటుందన్నారు. మండలస్థాయిలో ఆసక్తి కలిగిన రైతులు ఆర్బీకేలో సెరికల్చర్ సహాయకులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఓ గణేష్, సిరికల్చర్ అసిస్టెంట్ మునికృష్ణ, హార్టికల్చర్ సహాయకులు వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి కుంభాభిషేకం

నాగలాపురం: మండలకేంద్రంలోని బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీనాగవల్లీ సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయంలో నూతన అష్టబంధన మహా కుంభాభిషేక మహోత్సవం గురువారం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు మహా గణపతి, నంది బలిపీఠ ప్రతిష్ట అనంతరం 11 గంటలకు మహా కుంభాభిషేకం, నూతన విగ్రహ ఊరేగింపు ఉంటుందన్నారు. అనంతరం విఘ్నేశ్వర పూజ, మృత్సంగ్రహణ, గణపతి, నవగ్రహ, లక్ష్మీ హోమాలు, పూర్ణాహుతి, దీపారాధన ప్రసాదాల పంపిణీ ఉంటుందని చెప్పారు. 4వ తేదీ ఉదయం 6 గంటలకు వివిధ హోమ కార్యక్రమాలు, మహా కుంభాభిషేకం, సాయంత్రం స్వామివారి కల్యాణోత్సవం, ఊరేగింపు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

మహిళా పక్షపాతి సీఎం జగనన్న



సంపూర్ణ పోషణ కిట్లు అందిస్తున్న మంత్రి ఆర్‌కే రోజా



వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

- చిన్నబిడ్డల నుంచి పండుముసలి వరకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాం
- ప్రతి పథకం కూడా పారదర్శకంగానే పంపిణీ చేస్తున్నాం
- గతంలో గర్భిణులు, బాలింతలకు అందే పథకాలను కూడా జన్మభూమి కమిటీలు తినేసేవి
- వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీలో మంత్రులు ఆర్‌కే రోజా, నారాయణస్వామి

నగరి /పెనుమూరు(కార్వేటినగరం) : కడుపులోని బిడ్డ దగ్గర నుంచి పండుముసలి దాకా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమాన్ని అమలు చేస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. బుధవారం నగరి మున్సిపాలిటీ, చింతలపట్టెడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వైఎస్సార్ సంపూర్ణ పోషణలో భాగంగా ఏర్పాటు చేసిన టేక్‌హోం రేషన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. 611 మంది గర్భిణులకు, 437 మంది బాలింతలకు సంపూర్ణ పోషణ కిట్లు అందించారు.

ఆరోగ్యవంత సమాజ నిర్మాణమే లక్ష్యం

పెనుమూరు(కార్వేటినగరం) : ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. బుధవారం పెనుమూరులో సీడీపీఓ వినతశ్రీ ఆధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను ఆయన అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు పండరినాథ్, మోహన్, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, సర్పంచ్ మురళి, ఎంపీడీఓ నీలకంఠేశ్వర్, తహసీల్దార్ కళావతి పాల్గొన్నారు

పారదర్శకంగా కిట్ల పంపిణీ..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ పోషణ కిట్లలో 3 కేజీల బియ్యం, ఒక కేజీ కంది పప్పు, 500 గ్రాముల నూనె, 5 లీటర్ల పాలు, 25 గుడ్లు, 2కేజీల రాగిపిండి, ఒక కేజీ అటుకులు, బెల్లం 250 గ్రాములు, చిక్కీలు 250 గ్రాములు, ఖర్జూర పండ్లు 250 గ్రాములు ఉన్న బ్యాగ్‌ను ప్రతి బాలింతకు, గర్భిణికి ప్రభుత్వం అందించడం హర్షణీయమన్నారు. పౌష్టికాహార పదార్థాలను బాలింతలు, గర్భిణులే తీసుకోవాలి, కానీ గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు అన్నీ కాజేసినట్లే వీటిని కూడా మింగేశాయన్నారు. అయితే ఈ ప్రభుత్వంలో పోషణ కిట్లు పక్కదారి పట్టకూడదని ఫేస్ స్కానింగ్ ద్వారా పారదర్శకంగా వారికే సరకులు అందిస్తున్నారన్నారు.

కార్యక్రమంలో ఆర్డీఓ సుజన, సీడీపీఓ కృష్ణవేణి, మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్‌చైర్మన్ బాలన్, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ఎంపీడీఓ లీలామాధవి, డాక్టర్ కార్తిక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ, కౌన్సిలర్లు ఇంద్రయ్య, నళిని, కోఆప్షన్ సభ్యులు ఆనందకుమార్, ఎల్లప్పరెడ్డి, కృష్ణమూర్తి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ అజెండా



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి ఆర్‌కే రోజా

- మంత్రి ఆర్‌కే రోజా

నగరి : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ అజెండా అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని కరకంతాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆమె పర్యటించారు. స్థానికులు గజమాలలు వేసి హారతులు పట్టి ఆమెను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మండలస్థాయి అధికారులతో కలసి ప్రతి గడపకు వెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరిస్తూ సంక్షేమ బుక్‌లెట్లను అందజేశారు. అనంతఉం ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ అజెండా అన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి అంటే ప్రజలకు ధీమా అని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రీరామరక్ష అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల్లో నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని టీడీపీ నాయకులు లేని పోని విషప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్‌చైర్మన్ బాలన్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ, మున్సిపల్ కన్వీనర్ బీఆర్వీ అయ్యప్పన్, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, హౌసింగ్ డీఈ శంకరప్ప, సీడీపీఓ కృష్ణవేణి, మెప్మా టీఎల్‌ఎం సునీత, కౌన్సిలర్లు చిన్నపాప, గంగాధరం, మురుగ, కన్నాయిరం పాల్గొన్నారు.

యాగాతమ్మ సేవలో మంత్రి రోజా..

నగరి : మండలంలోని మాంగాడు గ్రామంలో యాగాతమ్మ తిరనాళ్లు వైభవంగా జరిగాయి. బుధవారం యాగాతమ్మ ఆలయం వద్ద తిరనాళ్ల ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ప్రత్యేకంగా అలంకరించిన ప్రభలో యాగాతమ్మ అమ్మవారిని అలంకరించారు. మంత్రి ఆర్‌కే రోజా ఉదయం యాగాతమ్మ తిరనాళ్లకు హాజరయ్యారు.

ఇంటి వద్దకే వైఎస్సార్ సంపూర్ణ పోషణ



వైఎస్సార్ కిట్లు అందుకున్న లబ్ధిదారులతో ఎంపీపీ విజయలక్ష్మి



కార్వేటినగరంలో..



పాలసముద్రంలో..

పుత్తూరు రూరల్: గర్భిణులు, బాలింతల సౌకర్యార్థం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను ఇళ్ల వద్దకే పంపిణీ చేయడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి మహిళా పక్షపాతి అని నిరూపించుకున్నారని ఎంపీపీ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం ఎంపీపీఎస్ పాఠశాల ఆవరణలో ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ ప్రతి పథకాన్ని మహిళల పేరిట అమలు చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక అధికారులు, నాయకులు, ఐసీడీఎస్ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

పుత్తూరు మెయిన్ స్కూల్‌లో..

రక్తహీనతను నిర్మూలించి సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కేఎల్‌ఎన్‌రెడ్డి సూచించారు. స్థానిక మెయిన్ స్కూల్‌లో గర్భిణులకు, మహిళలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీడీపీఓ పద్మజ, ఎంఎల్‌ఓ దిలీప్ మొదలి, కౌన్సిలర్ భానుమతి పాల్గొన్నారు.

ఇకపై ఇంటికే వైఎస్సార్ సంపూర్ణ పోషణ

విజయపురం (నగరి) : మండల కేంద్రంలో ఎంపీపీ జమున ఆధ్వర్యంలో టేక్ హోమ్ రేషన్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ బాలాజీ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం బాలింతలు, గర్భిణుల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో స్థానిక అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నింద్రలో..

నింద్ర: మండల కేంద్రం నింద్రలో ఎంపీపీ దీప బుధవారం గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా చవరంబాకంలో అధికారులు సంపూర్ణ పోషణ కిట్లను అధికారులు పంపిణీ చేశారు. అధికారులు, నాయకులు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్వేటినగరంలో..

కార్వేటినగరం: స్థానిక వెలుగు కార్యాలయంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను సీడీపీఓ పద్మసునంద ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజయ వర్మ పంపిణీ చేశారు. ఎంపీడీఓ మోహన్‌మురళి, ఏపీఎం విజయకుమార్ పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరులో..

గంగాధరనెల్లూరు : మండలకేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను గర్భిణులకు, బాలింతలకు ఎంపీపీ అనిత అందజేశారు. సర్పంచ్ సుబ్రమణ్యం, వైస్ ఎంపీపీ హరిబాబు, ఎంపీడీఓ శ్రీదేవి, తహసీల్దార్ ఇన్బనాథన్, వైద్యాధికారి షర్మిల, ఎంఈఓ అంజనేయులుశెట్టి పాల్గొన్నారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం : పాలసముద్రం రైతు భరోసా కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనురాధ సమక్షంలో జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, సర్పంచ్ అయ్యప్ప బుధవారం గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను వారు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సీహెచ్‌ఓ జ్ఞానశేఖర్ పాల్గొన్నారు.

యువత కోసమే 'ఆడుదాం ఆంధ్ర'



మాట్లాడుతున్న ఎంఈఓ నమశ్శివాయం

నగరి : యువతను సరైన దిశలో నడపడానికే 'ఆడుదాం ఆంధ్ర' టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ నమశ్శివాయం తెలిపారు. టోర్నమెంట్ నిర్వహణలో భాగంగా ఆయన స్థానిక వెలుగు కార్యాయంలో బుధవారం సచివాలయ కార్యదర్శులు, పీడీలు, పీఈటీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 17 ఏళ్లు, ఆపైన వయసు గలవారికి అన్ని గ్రామాలు, వార్డు సచివాలయాల స్థాయి నుంచి 'ఆడుదాం ఆంధ్ర' టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి నాడు ఈ టోర్నీ నిర్వహించడానికి ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఇందులో భాగంగా ఐదు వేర్వేరు దశల్లో ప్రతి గ్రామ, వార్డు సెక్రటేరియట్‌లో ఐదు కాంపిటీటివ్, మూడు నాన్-కాంపిటీటివ్ క్రీడలను యువతీ యువకుల కోసం నిర్వహిస్తామన్నారు. గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో గెలిచిన జట్లు మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీ పడతాయన్నారు. యువతను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి, మంచి అలవాట్లను అలవరుచుకునేలా చేయడమే 'ఆడుదాం ఆంధ్ర' టోర్నీ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ క్రీడల నిర్వహణలో అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సురేష్‌బాబు, నగరి మండల సీనియర్ పీడీ ఎన్.మణి, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

కమనీయం.. శ్రీనివాసుని కల్యాణం



ఉభయ దేవేరులతో ప్రసన్న వేంకటేశ్వరుడు

పుత్తూరు రూరల్: అప్పలాయగుంటలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం స్వామివారి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా జరిగింది. శ్రీవారి జన్మనక్షత్రమైన శ్రవణా నక్షత్రం రోజున స్వామివారికి కల్యాణం జరిపించడం ఆనవాయితీ. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. పద్మావతి, ఆండాల్ సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారిని పట్టు పీతాంబరాలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యులు ఆధ్వర్యంలో అగ్నిహోమం నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, భక్తుల గోవింద నామ స్మరణల నడుమ వేదమంత్రాలతో మాంగళ్యధారణ చేయించారు. మహామంగళ హారతులు ఇచ్చారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీవాణి, ఆలయ అధికారి శివకుమార్, భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దీప పూజ



దీపాలు వెలిగిస్తున్న మహిళలు



చంద్రమౌళీశ్వర ఆలయంలో..

నగరి : మున్సిపల్ పరిధిలోని చింతలపట్టెడ ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో నిర్వహిస్తున్న తిరనాళ్లలో భాగంగా బుధవారం దీప పూజ వైభవంగా నిర్వహించారు. 750 మంది మహిళలు దీపాలతో ఊరేగింపుగా వచ్చి ధర్మరాజుల స్వామి ఆలయంలోకి రావడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఆలయ ఉత్సవ మండపం వద్ద అధిక సంఖ్యలో ఆశీనులైన మహిళలు ఉత్సవ నిర్వాహకులు అందించిన అమ్మవారి చిత్రపటాల ముందు దీపాలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపపు పూజ అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులు కుంకుమ ప్రసాదాలు అందించారు. ఉత్సవ నిర్వాహకులు డాక్టర్ నటరాజన్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చంద్రమౌళీశ్వర ఆలయంలో..

మున్సిపల్ పరిధిలోని కీళపట్టు చంద్రమౌళీశ్వర ఆలయంలో ఆడి నెలను పురస్కరించుకుని దీపపు పూజను ఘనంగా నిర్వహించారు. మహిళలు శివగామి దేవి చిత్రపటాన్ని ఉంచి దీపాలను వెలిగించి పుష్పార్చనలు చేశారు.

దివ్యాంగుడికి వీల్‌చైర్ వితరణ



వీల్‌చైర్ వితరణ చేస్తున్న అగస్టీన్ సరోజిని

కార్వేటినగరం: పద్మసరస్సు ఎస్టీకాలనీకి చెందిన దివ్యాంగుడికి అగస్టీన్ 76వ జయంతిని పురస్కరించుకుని అగస్టీన్ సరోజనీ కుటుంబ సభ్యులు వీల్‌చైర్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగస్టీన్ జయంతి సందర్భంగా ఏటా పేదలకు అన్నదానం, సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం సర్పంచ్ ధనుంజయవర్మ మాట్లాడుతూ యోహోవా ఈరే చర్చి ఆధ్వర్యంలో ఎస్టీకాలనీలో పేదలకు బుధవారం అన్నదానంతో పాటు, దుస్తులు అందించడం అభినందనీయమన్నారు. ఎంపీటీసీ వెంకటేష్, పాల్గొన్నారు

పార్టీ అభివృద్ధికి కృషి చేయండి



కార్యకర్తలతో మాట్లాడుతున్న శివప్రకాష్ రాజు

పాలసముద్రం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు గ్రామస్థాయి నుంచి నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పని చేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శివప్రకాష్ రాజు తెలిపారు. బుధవారం పాలసముద్రం దళితవాడలో ఆయన పార్టీ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు.

రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు మరే రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదని, ఈవిషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత మనదే అన్నారు. ప్రస్తుతం అందుతున్న ఈ సంక్షేమ పథకాలు ఇలాగే అందాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించాలని ప్రజలను అడగాలన్నారు. ముఖ్యంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందేలా చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మురుగేష్, జగన్నాథం, రవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం

- అందుకే ఇంటింటా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు
- డిప్యూటీ సీఎం నారాయణస్వామి



లబ్ధిదారులతో సంక్షేమ ఫలాల వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

పెనుమూరు(కార్వేటినగరం) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయా ? లేదా ? అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారు మునేశ్వరి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వ పథకాలు అందేవి కావని, గత ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో మాలాంటి అమాయకులను తీవ్రఇబ్బందులకు గురి చేసే వారని అన్నారు. ఇప్పుడు వలంటీర్ల ద్వారా అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ పథకాలు ఇంటి గుమ్మానికి ప్రభుత్వం అందజేస్తున్నాయని, గతంలో ఎన్నడూ ఇలాంటి ప్రభుత్వ పథకాలు చూడలేదని ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అన్ని వర్గాలను అభివృద్ధి పరచడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పని చేస్తున్నారని, దేశ చరిత్రలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష ద్వారా హౌస్ హోల్డర్లు మార్పులు చేర్పులు చేసుకోవడానికి గొప్ప అవకాశాన్ని కల్పించిందన్నారు.

పచ్చబ్యాచ్‌ను ప్రజలు నమ్మరు..

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అడ్డుకోవడానికి చంద్రబాబు, ఎల్లోమీడియా, దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ దొంగల ముఠాను ప్రజలు నమ్మబోరని మంత్రి నారాయణస్వామి ఆరోపించారు. అనంతరం మండలంలోని ఉగ్రాణపల్లి ఉన్నత పాఠశాలలోని 245 మంది విద్యార్థులకు స్థానిక సర్పంచ్ మురళీరెడ్డి తన సొంత నిధులతో ఐడీకార్డులు, డైరీలు, విద్యా సామగ్రిని మంత్రి చేతుల మీదుగా వితరణ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం జగనన్న కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను, కళాశాలలను తీర్చిదిద్దారని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్ రెడ్డి, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు(ఎంపీటీసీ) యశోదారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దూదిమోహన్, కృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, యతీశ్వర్ నాయుడు, ప్రసాద్‌రెడ్డి, దాము, మురళి, ఎంపీడీఓ పండరీనాథ్ పాల్గొన్నారు.

నిజాయితీకి మారుపేరు జగనన్న

నీతికి, నిజాయితీకి మారు పేరు సీఎం జగనన్న ఒక్కరే అని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. పెనుమూరు మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఎవరైనా విమర్శిస్తే తాను ప్రతిఘటించేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తాను ఆత్మాభిమానం కలిగిన వ్యక్తినని, ఎవరి వద్దా ఎప్పుడూ చేయిచాచలేదన్నారు. పదవులు శాశ్వతం కాదని, ఆత్మాభిమానాన్ని తాను ఎప్పుడూ పోగొట్టుకోనని చెప్పారు.